## ఐదు జిల్లాలకు అడిషనల్ కలెక్టర్లు..

- ములుగుకు శ్రీజ, హనుమకొండకు రాధిక గుప్తా, జనగామకు పింకేశ్, మహబూబాబాద్‌కు వత్సల్, భూపాలపల్లికి కదిరావన్
- ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్




శ్రీజ, రాధిక గుప్తా

ములుగు,డిసెంబర్15(నమస్తేతెలంగాణ): వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ఐదు జిల్లాల కు నూతన అడిషనల్ కలెక్టర్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికు మారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2021 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారులను హనుమకొండ, ములుగు, జనగామ, మహబూబాబాద్ జిల్లాలకు, 2020 బ్యాచ్‌కు చెంది న ఐఏఎస్ అధికారిని జయశంకర్‌భూపాలపల్లి జిల్లాకు నియమించారు. హనుమకొండ అడిషనల్ కలెక్టర్‌గా రాధిక గుప్తా, ములుగుకు శ్రీజ, జనగామకు పర్మార్ పింకేశ్‌కుమార్ లలిత్ కుమార్, మహబూబాబాద్‌కు లెనిన్ వత్సల్ తొప్పో, జయశంకర్ భూపాలపల్లికి పి. కదిరావన్‌లకు పోస్టింగ్‌లు ఇచ్చారు.





పింకేశ్‌కుమార్, వత్సల్, కదిరావన్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED




★మాస్టర్ పుట్‌వేర్, మండిబజార్, వరంగల్ నందు పనిచేయుటకు సేల్స్‌మెన్స్ కావలెను. వెంటనే సంప్ర: M. అస్లాం, సెల్: 9700909950
NTW-321591

★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

CHANGE OF NAME
I, **MUJJIGA VEERA LAXMI** (New Name), previously called **MUJIGA VEERA LAXMI** (Old Name), and R/o. H.No. 24-4-247, Shastri Nagar, Durga Kazipet, Kazipet Mandal, Hanumakonda District - 506004, T.S., India. and solemnly declare. both are same.

CHANGE OF NAME
I, **KOMRE RAGHUPATHI** (New Name), previously called **KUMURELI RAGHUPATHI** (Old Name), and R/o. H.No. 4-142/4, Nainpaka Village, Chityala Mandal, Jayashankar Bhupalpally Dist.- 506356, T.S., India. and solemnly declare. both are same.

కమర్షియల్ బిల్డింగ్ లీజు/ రెంటు



★హన్మకొండ-కరీంనగర్‌కు వెళ్లే మేన్‌రోడ్డుకు, చింతగట్టు R.T.O & O.R.R. కు దగ్గర 33x110 (3600 Sft.) ఓపెన్ కమర్షియల్ బిల్డింగ్ షోరూంలకు (2&4) Any కమర్షియల్ (గ్లాస్‌మార్ట్స్, షైపుడ్స్, రెస్టారెంట్స్, హాస్పిటల్స్‌కు అనుకూలం) గలది. Lease/ Rent కు ఇవ్వబడును. Cont. 9866324417.
NTW-321477

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా..

- అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం
- జిల్లాలోని 695 కేంద్రాల్లో 30,061 మందికి లబ్ధి
- ఐసీడీఎస్ అధికారుల ప్రత్యేక పర్యవేక్షణ



పడమటికేశ్వాపూర్‌లో చిన్నారులకు బోధిస్తున్న అంగన్‌వాడీ టీచర్

బచ్చన్నపేట, డిసెంబర్ 15 : చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతోపాటు విద్యాబుద్ధులు చెబుతూ వారు ఆరోగ్యంగా ఉండేలా అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఇందుకోసం ఐసీడీఎస్ అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. చిన్నారుల్లో బరువు తక్కువ, రక్తహీనత, ఎత్తు పెరగక పోవడం వంటి సమస్యలపై దృష్టి పెడుతున్నారు. వారు ఆరోగ్యంగా ఉండేలా అన్ని రకాల వైద్య పరీక్షలు చేయిస్తున్నారు. ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా 6 నెలల నుంచి మూడేళ్లలోపు చిన్నారులు, 3 నుంచి 6 ఏళ్లలోపు పిల్లలకు బాలామృతం, కోడిగుడ్డు, దినం తప్పించి దినం ఆకు కూరలతో పౌష్టికాహారం అందిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోకి వచ్చే పిల్లలకు చదువుతో పాటు ఆరోగ్యం అందుతుందన్న నమ్మకాన్ని టీచర్లు కలిగిస్తున్నారు. ఆ దిశగా చిన్నారులకు సేవలు అందిస్తున్నారు. జనగామ జిల్లాలోని మూడు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో 695 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో గర్భిణులు 3,063, బాలింతలు 2,707 మంది, 7 నెలల నుంచి మూడేళ్ల వయసున్న పిల్లలు 13,926 మంది, మూడేళ్ల నుంచి ఆరేండ్లలోపున్న వారు 10,365 మందితో కలిపి మొత్తం జిల్లా వ్యాప్తంగా 30,061 మంది అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లబ్ధి పొందుతున్నారు.

### అంతా ఆన్‌లైన్‌లో..

గతంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు ప్రతీది రికార్డుల్లో నమోదు చేసేవారు. కానీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక పారదర్శకంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలన్న లక్ష్యంతో ఆన్‌లైన్ సేవలకు ప్రభుత్వం రూట్ క్లియర్ చేసింది. అందులో భాగంగా కేంద్రానికి వచ్చే చిన్నారులు, వారికిచ్చే పౌష్టికాహారం, కోడిగుడ్లు, ఇతర సరుకుల వివరాలను, పిల్లల హాజరును సైతం ప్రతి రోజూ ఆన్‌లైన్‌లో పొందుపర్చేలా టీచర్లకు స్మార్ట్‌ఫోన్లు అందించారు. ప్రాజెక్టుల వారీగా శిక్షణ ఇచ్చి మొబైల్‌లో యాప్‌లను కొనసాగిస్తున్నారు.

### అంగన్‌వాడీ కేంద్రాలపై పర్యవేక్షణ..



చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన విద్య అందేలా కృషి చేస్తున్నం. రాయడం, చదువడం నేర్పిస్తున్నం. రక్తహీనత ఉన్న వారికి కోడిగుడ్డు, బాలామృతం ఇస్తున్నాం. బరువు తక్కువ ఉన్న వారిపై తల్లిదండ్రులకు తెలియజేస్తున్నం. చిన్నారుల్లో మార్పులను ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నం. వారికి అర్థమయ్యేలా ఆటపాటలతో బోధన అందిస్తున్నం. మూడు నెలలకోసారి పురోగతి, ఆరోగ్యంపై ప్రోగ్రెస్ కార్డులు ఇస్తున్నాం. అంగన్‌వాడీ కేంద్రాలను నేను, సూపర్‌వైజర్లు నిరంతరం పర్యవేక్షిస్తున్నం.

–జయంతి, జిల్లా స్త్రీశిశు, సంక్షేమాధికారి

### చిన్నారులకు ప్రీ స్కూల్ విద్య..

ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రీ స్కూల్ విద్యలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతి టీచర్ ఇంగ్లిష్‌లో బోధన చేస్తున్నారు. రెండున్నర నుంచి మూడేళ్ల వయసున్న చిన్నారులను నర్సరీ, మూడు నుంచి నాలుగేండ్ల వయసున్న వారికి యూకేజీగా విభజన చేసి వారి స్థాయిని బట్టి విద్యను బోధిస్తున్నారు. అంకెలు, అక్షరాలు అర్థయ్యేలా చెబుతున్నారు. నాలుగేండ్లు పైబడిన వారికి విద్యతో పాటు సృజనాత్మక కృత్యాలపై అవగాహన కల్పిస్తున్నారు. మధ్యాహ్నం 1 గంట నుంచి రెండున్నర గంటల వరకు కేంద్రంలోనే నిద్ర పోయేలా దగ్గరుండి పర్యవేక్షిస్తుంటారు. వారు లేచాక తరగతులు యధావిధిగా నిర్వహిస్తూ ఆటపాటలు నేర్పిస్తున్నారు.

### విద్యతోపాటు ఆటపాటలు..

జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, కొడకండ్ల పరిధిలోని ప్రాజెక్టుల్లో 695 అంగన్‌వాడీ కేంద్రాల్లో జీరో నుంచి మూడేళ్ల లోపు పిల్లలు 13,926, మూడేళ్ల నుంచి ఆరేండ్లలోపు వారు 10,365 మంది ఉన్నారు. వీరికి నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. కేంద్రానికి వచ్చినప్పటి నుంచి సాయంత్రం ఇంటికి వెళ్లే వరకు సొంత బిడ్డలా వారిని పర్యవేక్షిస్తూ, చదువుతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. ఆటపాటలతో వారికి అర్థం అయ్యేలా చదువును బోధిస్తున్నారు. కథలు, కాలక్షేపాల ద్వారా వారి బుర్రకు పదును పెడుతున్నారు. సకలంలో బరువులు తీయడం, ఎత్తును పరిశీలించడం, ఆరోగ్య పరీక్షలు చేయించడం, ఆ వివరాలన్నీ ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయడం వంటి బాధ్యతలు అంగన్‌వాడీ టీచర్లే తీసుకుంటారు.

## కాంక్రీట్ మిల్లర్ల చోరీ కేసులో తండ్రీకొడుకుల అరెస్ట్

**జనగామ డీసీపీ సీతారాం వెల్లడి**



నిందితుల అరెస్ట్ వివరాలను వెల్లడిస్తున్న జనగామ డీసీపీ సీతారాం

జనగామ చౌరస్తా, డిసెంబర్ 15 : కాంక్రీట్ మిల్లర్లను చోరీ చేసిన తండ్రి, అతడి ఇద్దరు కొడుకులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జనగామ డీసీపీ పీ సీతారాం తెలిపారు. నిందితులను నుంచి రూ.4 లక్షల 10 వేల విలువైన మూడు కాంక్రీట్ మిల్లర్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. శుక్రవారం వెస్ట్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో ఏసీపీ కే దేవేందర్‌రెడ్డితో కలిసి డీసీపీ సీతారాం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా ఎడ్లపాడు మండలం సోలాస గ్రామానికి చెందిన తిరుపతి శివయ్యకు హరికృష్ణ, బాలయ్య కుమారులు. వీరు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పెట్రోల్ బంకులో పనిచేసేవారు. వచ్చే వేతనం కుటుంబ పోషణకు సరిపోక పోవడంతో దొంగతనాలు చేసేందుకు నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో గత నెలలో సిద్దిపేట వన్ టౌన్‌తో పాటు టూ టౌన్ పీఎస్ పరిధిలో రెండు కాంక్రీట్ మిల్లర్లను చోరీ చేశారు. ఇటీవల జనగామలోని రైల్వే స్టేషన్ సమీపంలో మరో కాంక్రీట్ మిల్లర్‌ను చోరీ చేశారు. మూడు మిల్లర్లను చెట్ల పొదల్లో దాచారు. వీటిని రెండు రోజుల క్రితం విక్రయించడానికి పై ముగ్గురు చెట్ల పొదల్లో అనుమానాస్పదంగా తిరుగుతుండగా అర్బన్ సీఐ ఎలబోయిన శ్రీనివాస్ సూచన మేరకు క్రైమ్ పార్టీ సిబ్బంది వారిని పట్టుకొని విచారించినట్లు డీసీపీ సీతారాం తెలిపారు. నేరం ఒప్పుకోవడంతో తండ్రీ తనయులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభకబర్చిన జనగామ అర్బన్ సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌తో పాటు ఎస్సై జీ అరుణ్, ఏఎస్సై పీ శ్రీనివాసరాజు, కానిస్టేబుల్లు కే మహేశ్, బీ కరుణాకర్, టీ రామన్నను డీసీపీ సీతారాం అభినందించారు. ఈ సమావేశంలో ఎస్సైలు సృజన్, తిరుపతి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తుఫాన్‌తో పంట నష్టపోయానని..

- అప్పులు ఎలా తీర్చాలని మనస్తాపంతో గడ్డి మందు తాగినరైతు
- చికిత్స పొందుతూ మృతి

మంగపేట డిసెంబర్15: ఇటీవల వచ్చిన తుఫాను ప్రభావంతో తన మిర్చి తోట దెబ్బతినగా, పంట పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులు మీద ప డతాయని ఆందోళనకు లోనైన ఓ రైతు గడ్డి మందుతాగి మృతి చెందిన ఘటన మండలంలో ని తిమ్మంపేటలో జరిగింది. కుటుంబ సభ్యులు, సహచర రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగపేట మండలం తిమ్మంపేటకు చెందిన రైతు పోకల పుల్లయ్య(50) మల్లూరు అత్త చెరువు సమీపంలో తన కున్న మూడు న్నర ఎకరాల పొలంలో ఈ ఏడాది మిరప తోట సాగు చేశాడు. అయితే ఇటీవల వచ్చిన తుఫాను కారణంగా మిరప చెట్లన్నీ చనిపోయాయి. ఈక్ర మంలో ఆందోళనకు లోనైన పుల్లయ్య పంట పెట్టు బడి కోసం తీసు కొచ్చిన అప్పులు తీర్చలేనేమో నన్న భయంతో ఈ నెల 14న తన పొలం వల్ల గడ్డి మందు తాగి పడిపోయాడు. దీంతో కు టుంబ సభ్యులు వైద్యం కోసం హుటాహుటిన హ నుమకొండ లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. పుల్లయ్యకు చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించి శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు. మృతుడికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. ఈ ఘటనతో స్థానికంగా విషాదం అలుముకుంది.

## గోదావరిలో యువకుడి గల్లంతు

మంగపేట, డిసెంబర్ 15: మండలం లోని కమలాపురం శివారు ఇన్‌టే క్‌వెల్ సమీపంలోని గోదావరి నదిలో శుక్ర వారం యువకుడు గల్లంతయ్యాడు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకా రం.. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మృతి చెందగా అంత్యక్రియల అనంతరం సమీ పంలోని గోదావరి స్నానాలకు వెళ్లగా వారితో పాటు రాంశెట్టి రాము (22) కూడా నదిలో దిగి స్నానం చేస్తున్నాడు. ఈ క్రమంలో ప్రవాహంలో గల్లంతయ్యాడు. గమనించిన స్నేహితులు వెతికినా ఆచూకీ లభించలేదు. వెంటనే ఈ విషయాన్ని ఎస్సై రవికుమార్‌కు సమా చారం అందించగా, ఆయన సిబ్బందితో చేరుకొని జాలర్లు, గజ ఈతగాళ్లతో యువకుడి ఆచూకీ కోసం వెదికారు. చీకటిపడేంత వరకు గాలించినా రాము ఆచూకీ లభించలేదు.

## మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

ములుగురూరల్, డిసెంబర్ 15: పురుగుల మందు తాగి యువకుడు మృతి చెందిన ఘటన ములుగు మండలంలోని బండారుపల్లిలో చోటుచేసుకుంది. మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇండ్ల రాజు–రజిత దంపతుల చిన్న కుమారుడు మహేష్ అలియాస్ మనీ(25) బేకరీని ఏర్పాటు చేయగా వ్యాపారం నడువలేదు. దీంతో మూడు రోజుల క్రితం ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం వరంగల్‌కు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని దవాఖానకు తీసుకెళ్లారు. అక్కడి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు.